



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 08 | సంచిక : 271 | కాకినాడ | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 12 జూన్ 2025 | పేజీలు: 12 | వెల: 2/-


# బిజెపి కొత్త ఆలోచన

## పవన్ కళ్యాణ్‌కు సీఎం పదవి..?

- ప్రముఖ రాజకీయ విశ్లేషకులలో ఒకరైన ప్రొఫెసర్ కంచె ఐలయ్య పలు కీలకమైన వ్యాఖ్యలు
- ఎలాంటి పని చేయడానికి అయినా వెనకాడరు అంటూ అభిప్రాయం
- గతంలో చంద్రబాబు, మోదిని ఎన్నో విమర్శలు చేశారు. మళ్ళీ ఇప్పుడు మిత్రుడుగా మలుచుకోవడం చాలా వ్యూహాత్మకం
- పవన్ ను భవిష్యత్తులో తమ పార్టీలోకి విలీనం చేసుకొనే అవకాశాలు

విశ్వం వాయిస్ న్యూస్

ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు పైన ప్రముఖ రాజకీయ విశ్లేషకులలో ఒకరైన ప్రొఫెసర్ కంచె ఐలయ్య పలు కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి తిరిగి రాకపోతే కచ్చితంగా టిడిపి పార్టీ దెబ్బతింటుందని భావించిన చంద్రబాబు నాయుడు.. ఎలాంటి పని చేయడానికి అయినా వెనకాడరు అంటూ ఆయన






## కొత్త టోల్ విధానం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్



## విద్యార్థుల సమస్యలపై రాహుల్ ఆవేదన.. ప్రధాని మోదీకి లేఖ

## దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు



- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదు
- దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం


# ఫ్యాన్ పార్టీకి ఊపిరి

## వైసీపీలో జాయినింగ్స్‌కు గ్రీన్ సిగ్నల్

విశ్వం వాయిస్ న్యూస్ గుంటూరు


వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల

- మిగతా3లో



# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

- ఏడాది పాలనపై మంత్రి నాదెండ్ల మనోహర్
- గత ఐదేళ్ల అరాచక పాలనతో గాడితప్పిన వ్యవస్థను సరిచేయడానికి సమయం పట్టింది
- దాదాపు 10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం
- పెన్షన్లకు ఏటా 37 వేల కోట్లు, నెలనెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నాం
- ధాన్యం కొనుగోలులో రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు, పారదర్శకతకు పెద్దపీట
- కూటమిలో జనసేన పార్టీకి ఎక్కువ బాధ్యత, పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ముందుకెళ్తాం
- కేంద్రం నుంచి రాష్ట్రానికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందుతోందంటున్న నాదెండ్ల



# సూపర్ సిక్స్‌లో మరో హామీకి గ్రీన్ సిగ్నల్



- నేడు తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయం
- 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం
- ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు

విశ్వం వాయిస్ న్యూస్ హైదరాబాద్

సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదైన సందర్భంగా గురువారం తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ చేయనుంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు చేయనున్నారు. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే నిధులు జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు విధి విధానాలు ఖరారు చేస్తూ ఇవాళ జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా

- మిగతా3లో



# ఇలాంటి ప్రధానిని చూడలేదు

- మోదీ సర్కార్‌పై ఖర్గే ఆరోపణలు
- కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసింది
- 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారు
- దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారు
- యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు.

# పోలవరం, బనకచర్లతో రాయలసీమ అభివృద్ధి



- మంత్రి నిమ్మల రామానాయుడు
- పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుంది
- రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి నింపే ప్రయత్నం చేస్తున్నారు

విశ్వం వాయిస్ న్యూస్ కర్నూలు

పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌లు పూర్తి అయితే రాయలసీమ పచ్చగా మారుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓర్వలేక వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుందని వెల్లడించారు. రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి

- మిగతా3లో

# మోదీ ఇచ్చారు.. చంద్రబాబు ఎగ్గొట్టారు

-మొదటిపేజీ తరువాయి

ఇటీవలే ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కవకు అమ్ముకోవాల్సిన పరిస్థితి.

మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మోదీ ఇచ్చారు.. చంద్రబాబు ఎగ్గొట్టారు

**మా హయాం.. రైతులకు స్వర్ణయుగం**

మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకే(రైతు భరోసా కేంద్రాలు)లు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదు.

**కూటమి పాలనలో అధ్వానం**

కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు.



**చంద్రబాబుకు జగన్ హెచ్చరిక**

వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు.

# 10 మంది డేంజర్ లోనే...

**విశాఖపట్టణం :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటప డుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే సరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమస్యలను పరిష్కరిం చడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజామస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అద్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.



# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు**

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెంచిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. "కష్టపడి పండించిన రైతుకు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే 12,800 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది ఒక అద్భుతమైన మార్పు. రేపటి నుంచి మధ్యాహ్న భోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 41,000 ప్రభుత్వ పాఠశాలలు, 3,900 సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్న బియ్యాన్ని 25 కిలోల ప్యాకెట్లలో క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నాం. పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ విధానం విఫలమైందని, 9,260 వ్యాన్లు కొనుగోలు చేసి 1,650 కోట్ల ఆర్థిక నష్టం కలిగించారని ఆరోపించారు. తాము ఇప్పుడు 29,760 ఫెయిర్ ప్రైస్ షాపులను బలోపేతం చేసి, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు (15.74 లక్షల కుటుంబాలకు) నేరుగా ఇంటికే సరుకులు అందిస్తున్నామని, ఇప్పటికే 78% డెలివరీలు పూర్తయ్యాయని చెప్పారు. తొలి ఏడాది ప్రభుత్వంపై దృష్టి సారించామని, రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

## సూపర్ సిక్స్‌లో మరో హామీకి గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.

తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడికి వెళ్లే పిల్లలందరికీ తల్లికి వందనం అందుతుందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు చేశామని పేర్కొన్నారు

## పోలవరం, బనకచర్లతో రాయలసీమ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. కల్లూరు మండలం తడకనపల్లెలో రూ.678.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. రూ.141 లక్షలతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుంచి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పాల్గొన్నారు. తడకనపల్లి గ్రామం మహిళలు దేశానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చి, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తర్వాతే మహిళలకు పూర్తిస్థాయిలో స్వాతంత్రం వచ్చిందని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకాన్ని సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచిన పెన్షన్ అందించామని వెల్లడించారు మంత్రి నిమ్మల రామానాయుడు. రూ.1000లు పెన్షన్ పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కర్నూలు జిల్లాలో 2294 పనుల కోసం రూ.2014 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. 5653 హెక్టార్ల డ్రిప్‌ను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. రూ.3800 కోట్లు హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశామని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, తట్ట మట్టి కూడా తీయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మోటార్లను సైతం పూర్తి స్థాయిలో వాడుకోలేదని చెప్పారు. 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే, అందులో కర్నూలు జిల్లాకే 30 శాతం పోస్టులు కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఫ్యాన్ పార్టీకి ఊపిరి

-మొదటిపేజీ తరువాయి

మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది. ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

## బిజెపి కొత్త ఆలోచన

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయంగా తెలిపారు. జనసేన, పొత్తు పెట్టుకోవడం పార్టీకి చాలా అనుకూలంగా 2024 లో మారిందని.. గతంలో చంద్రబాబు, మోదిని ఎన్నో విమర్శలు చేశారు. మళ్ళీ ఇప్పుడు మిత్రుడుగా మలుచుకోవడం చాలా వ్యూహాత్మకం అంటూ తెలిపారు. చంద్రబాబు అరెస్టు అయిన తరువాతే ప్రజలలో సానుభూతి పెరిగిందని అదే పార్టీకి బలంగా మారిందని తెలిపారు. ఇలాంటి సమయంలోనే మాజీ వైయస్ జగన్మోహన్ రాజకీయ ప్రణాళిక పైన కూడా చాలా సూచనలు ఉన్నాయని తెలిపారు.. ఒంటరిగా పోటీ చేస్తానని వైఖరి మార్చుకోవాలని ఒక జాతీయ పార్టీతో కలిస్తే మేలు అన్నట్లుగా తన అభిప్రాయమని తెలిపారు ఐలయ్య. దేశవ్యాప్తంగా కూడా అన్ని పార్టీలు కూటమిగా కలుస్తున్నాయని మాత్రం ఒంటరిగా ఉండడం వల్ల జాతీయస్థాయిలో పాత్ర పెరగాలి అంటే రాజకీయంగా కలయికలు అవసరమని తెలిపారు ఐలయ్య. ఇక పవన్ రాజకీయ భవిష్యత్తు పైన మాట్లాడుతూ.. పవన్ ను భవిష్యత్తులో తమ పార్టీలోకి విలీనం చేసుకొనే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని తెలిపారు.. మహారాష్ట్రహాలోగా కాపు సామాజిక వర్గానికి పదవి ఇవ్వాలని అందుకు సంబంధించి వ్యూహాలు అమలు చేసేలా కనిపిస్తోంది అంటూ ఐలయ్య తెలిపారు. అలాగే ఉపముఖ్యమంత్రిగా యాధవ్ ను నియమించేలా కూడా వ్యూహం రచించవచ్చు అంటూ తెలిపారు. ప్రాంతీయ పార్టీల హవా తగ్గించాలని వ్యూహంగా అడుగులు వేస్తోందంటూ తెలిపారు ఐలయ్య.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 12 జూన్ 2025

www.viswamvoice.com



## కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ

### కూటమి ప్రభుత్వం మానవ హక్కులను కాల రాస్తుంది... ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ బొమ్మి

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** పత్రికా రంగంలో నీతికి, నిజాయితీకి మారుపేరుగా ఉన్న సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావుపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టి, తప్పుడు కేసు నమోదు చేసి, అరెస్టు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించడమే కాకుండా, రాష్ట్రంలో అనేక చోట్ల ఒకే ఫిర్యాదును కేసులుగా నమోదు చేయటం శోచనీయం అని అన్నారు. అదేవిధంగా సాక్షి కార్యాలయం పై కూటమి నాయకులు పెట్రోల్ బాటిల్ తో దాడి చేసి తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వానికి పత్రికా రంగంపై చిత్తశుద్ధి ఉంటే దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావుపై అట్రాసిటీ, ఐటీ చట్టం కింద నాన్-బెయిలబుల్ సెక్షన్లలో నమోదు చేయటం జరిగింది.కొమ్మినేని కేసులపై కోర్టులో జడ్జి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి డీఎస్పీ, ఎస్పీకి మెమో జారీ చేయడం జరిగింది. కొమ్మినేని పై నమోదు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో



పాటు, సెక్షన్ 356(2) సెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. "ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఈ కేసునకు ఎలా వర్తిస్తుంది?" అని న్యాయమూర్తి పోలీసులను సూటిగా ప్రశ్నించారు. గతంలో ఒకసారి హెచ్చరించినప్పటికీ, మళ్ళీ అవే సెక్షన్లను ఎలా నమోదు చేస్తారని నిలదీశారు. కూటమి ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేసినా కూడా సిగ్గు లేదని, మన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, న్యాయస్థానాలకు మన రాష్ట్రంలో విలువలేదనీ తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైగా అయినప్పటికీ ప్రజల నుండి తీవ్రమైన విమర్శలు, వ్యతిరేకతను మూటకట్టుకుందని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ దీనిని డైవర్ట్ చేయడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని చిన్నారులపై లైంగిక దాడులు,హత్యలు జరుగుతుంటే పట్టించుకోని ప్రభుత్వం, ఇటువంటి తప్పుడు రాజకీయాలు చేస్తుందని, ప్రజలందరూ దీనిని గమనిస్తున్నారని తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయులకు పూర్తి స్వేచ్ఛ రాజ్యాంగంలో కల్పించబడిందని, ఈ ప్రభుత్వం ఆ హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఇటువంటి తప్పుడు విధానాలను మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు.

## బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

### విద్యార్థులకు అన్ని వసతులు అధికారులు కల్పించాలి

### సంబంధిత శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్








**ముమ్మిడివరం/అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** బుధవారం స్థానిక మండల పరిధిలోని టానే లంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బా లికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయం లో పలు పనులు చేప ట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు పాఠశాల చుట్టూ తు ప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడి కక్కడే ఇంకి పోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వాటి స్థానే కొత్త మోటార్లను ఏర్పాటు, అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్ట ర్లను 15 సీసీ కెమెరాలను పరిశీలించారు లైట్లు ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంక్ క్యాంపస్ పెయిం టింగ్, పెయింటింగ్ పై కొటే షన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు మరుగుదొడ్లకు కొత్త తలుపులు దోమల మెస్సులు ఏర్పా టు పనులను ఆయన పరిశీలించారు. గురుకు లాలలో ప్రవేశించి విద్యా భ్యాసం చేసే బాలికలకు అన్ని వసతులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఈ యొక్క మరమ్మత్తు పరిశు భ్రత పనులు పటిష్టం చేస్తూ చుట్టుపక్కల పొలాల నుండి ఎలుకలు పాఠశాలలో ప్రవేశించకుండా ఎలుకల బెడద నివారణకై చర్యలు బలోపేతం చేయడం జరి గిందన్నారు ఈ సందర్భంగా ఆయన పాఠశాల సమస్యలపై ఆరా తీయగా ప్లే గ్రౌండ్ ఎత్తు చేయాలని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ వారిని కోరారు ప్లే గ్రౌండ్ ఎత్తు పనులను ఇంజనీర్ ద్వారా చేపడ తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ రాజ్ ఏఈ రాంజీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగా భవాని తాసిల్దార్ సుబ్బలక్ష్మి రెవెన్యూ సిబ్బంది గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

## ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి అన్నదాన పథకమునకు విరాళాలు



కొత్తపేట, ఆత్రేయపురం, జూన్ 11.విశ్వం వాయిస్ న్యూస్. ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ - గోపాల స్వామి వారికి దెందులూరు మండలం, సీతంపేట వాస్తవ్యులు సుంకర మహేష్ కుమార్ జ్యోత్స్న దంపతులు స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116/-లు అమలాపురం మండలం, బండారులంక వాస్తవ్యులు భోజనపల్లి కేశవ కృష్ణ రత్నమాల దంపతులు అన్నదాన పథకమునకు రూ.10,116/-లులి విరాళంగా విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది అని ఆలయ కార్య నిర్వాహణాధికారి తెలియజేశారు.

## యోగ పోటీలలో ప్రతిభను చాటి జిల్లా పేరు దేశస్థాయిలో ఇనుమడింప చేయాలి



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** బుధవారం స్థానిక గోదావరి భవన్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో, షోలో యోగ పోటీలకు 10-18 మధ్య వయసు గల వారు 8 మంది పాల్గొనగా, 19- 35 మధ్య వయసుగల వారు ముగ్గురు, 35 సంవత్సరాలు పైబడిన వారు నలుగురు పాల్గొ న్నారని జిల్లాకలెక్టర్ తెలిపారు. స్థానిక గోదావ రి భవన్ నందు యోగ పై ఆసక్తి ఉన్నవారు ఈనెల 14 వరకు హాజరై యోగ పోటీలలో పాల్గొని ప్రతిభ ను కనబరిచి విజేతలగా నిలవాలని ఆయన తెలిపారు ఈ పోటీలలో విజేతలు గా నిలిచిన వారికి ఈ నెల 21వ తేదీ విశాఖ పట్నం లో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో యోగా లో పాల్గొనే అవకాశం ఉంటుంద న్నారు. యోగ పై పాటలు పాడిన వారికి లక్ష వరకు బహుమతి ప్రధానం ఉం టుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ యొక్క యోగ పోటీల నిర్వహ ణలో యోగా గురువుల ను న్యాయ నిర్ణేతలుగా నియమించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ కె విజయ కుమారి, డాక్టర్ డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ కనకదుర్గ, జి దుర్గాప్రసాద్ సిహెచ్ ఉషారాణి డి శాంత కుమారి, కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డిపల్లి లో ఏరువాక పౌర్ణమి వేడుక

**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్**


స్థానిక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులు కలిసి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నాగలికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు భూసార పరీక్షలకు సంబంధించిన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్. ఏడి షంషే. ఏవో కదలి ప్రసాద్.మాజీ సర్పంచ్ కె సూర్య భాస్కర్ రావు. నీటి సంఘం డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్. వెంకటలక్ష్మి.



ప్రేమ్ కుమార్. అప్పారి వెంకటరమణ. గుత్రం ధర్మా రాజు. రేలంగి జ్యోతి.షేక్ అమీర్. దొరబాబు. ఎన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## జనసేన వీర మహిళల కృషితో పేద విద్యార్థికి ప్రైవేటు స్కూల్ నందు ఉచిత విద్య

### మానవత్వం చాటుకున్న స్కూల్ యాజమాన్యం.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** జనసేన వీర మహిళ గుండుమోగుల లక్ష్మి ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించారు. అయితే ఆమె కుమారుడు రూపేష్ సర్ సివీ రామన్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు.వారి ఆర్థిక పరిస్థితి కారణంగా చదివించే స్తోమత లేక పోవడంతో జనసేన వీర మహిళలు కొప్పుల నాగ మానస, చేట్ల మంగతాయారు, కర్రి లక్ష్మి దుర్గ తదితరులు బుధవారం స్కూల్ చైర్మన్ రవణం వేణుగోపాల్ ను కలిసి బాలుడి ఆర్థిక పరిస్థితి వివరించడంతో ఆయన పెద్ద మనసుతో ఉచిత విద్యను అందిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పూర్తి ఫీజు రాయితీ ఇచ్చిన స్కూల్ యాజమాన్యానికి వీరమహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు రాయవరం ఎమ్మెల్యే వేగుళ్ల రాక

### 33.50 లక్షల నిధులతో చేపట్టిన నూతన నిర్మాణాల ప్రారంభం

### సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**రాయవరం,జూన్ 12,విశ్వం వాయిస్ న్యూస్,రిపోర్టర్ :** మండల కేంద్రమైన రాయవరంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం ఉదయం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారని శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. సునీత తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో సుమారు 33.50 లక్షల పీఎం శ్రీ నిధులతో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీ,పలు నూతన నిర్మాణాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారని, కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్, డి.ఈ.వో, డి.వై.ఈ.వో,ఎం.ఇ.వో లు పాల్గొంటున్నారని తెలిపారు, అనంతరం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేయనున్నారని హెచ్.ఎం సునీత పేర్కొన్నారు.

## సాక్షిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** సాక్షి కార్యాలయంపై దాడులు చేసిన కూటమి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అల్లవరం మండల ప్రింట్ మీడియా రిపోర్టర్లు ఎస్సై తిరుమలరావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కె.మురళీకృష్ణ, గంటా అరుణ్బాబు, పిండి గణేష్, మధుర శేఖర్ పాల్గొన్నారు.

## గల్లంతయిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** యానం బీచ్ దగ్గర మంగళ వారం ఉదయం జరిగిన ప్రమాధంలో మాచవరం నికి చెందిన కుసుమ వారి పేటకు చెందిన యాళ్ళ హరి కిశోర్ బిచ్ లో స్థానానాకి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన విషయం తెలిసిందే. విహారయాత్ర కెళ్ళి తిరిగిరాని అనంతలోకాలకు వెళ్లిపోయారు. అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన యాళ్ల హరి కిషోర్ 19 సంవత్సరాలు చల్లపల్లి వద్ద ఉన్న యస్ యానాం బీచ్ లో స్నానానికి వెళ్లి స్నానానికి వెళ్లి తిరిగిరాని లోకానికి వెళ్ళారు. ఇతను వెంట మరో నలుగురు వెల్లాగా మరోకరు ఇద్దరు మరనించారు మిగతా ముగ్గురు ఇంటికి క్షేమంగా చేరుకున్నరు జరిగిన విషయం తెలుసుకోన్న స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాచవరం కుసుమావారి పేటకు చేరుకోని బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గురైన యాళ్ళ కిషోర్ తండ్రిని వివరాలు అడితెలుకోని వారి కుటుంబ సభ్యులనుకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు , జనసేన మండల అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ, అరిగెల సూరిబాబుగారు , దొమ్మేటి సాయి కృష్ణ, తాటికాయల శ్రీనివాస్ , కుసుమ వీర వెంకట సత్యనారాయణ, కుసుమ సత్యనారాయణ, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని కోనసీమ ఆహార నిధి వీరంశెట్టి సతీష్ ఆద్వర్యంలో రైతు పూజోత్సవం





**కొత్తపేట జూన్ 11. విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట డివిజన్,అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని రైతు పూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన కోనసీమ ఆహార నిధి వ్యవస్థాపకులు వీరంశెట్టి సతీష్.ఏరువాక పౌర్ణమి రైతు పూజోత్సవ కార్యక్రమా న్ని గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని రైతులకు అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, రైతులను దుస్సాలు వాతో సత్కరించి, నూతన వస్త్రాలు,మామిడి పండ్లు అందించిన వీరంశెట్టి సతీష్. ఏరువాక పౌర్ణమి అంటే తొలకరి సమయంలో రైతులు వరినాట్లు నాటడానికి, భూమి పూజ చేయడానికి ఒక పండుగలా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరంశెట్టి రామకృష్ణ పరమహంస, మహేష్, ఆకెళ్ళ బుజ్జి మరియు ఆహార నిధి ప్రతినిధులు వీరు గట్టెం, బందారు సురేష్, పోలిశెట్టి పవన్ మహేష్,వేదుల్లపల్లి అయ్యప్ప స్వామి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో మహిళా భద్రత కరువాయే... చైర్ పర్సన్ రాణి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ...** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయని మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆరోపించారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. దీనికి నిరసనగా అమలాపురంలో జిల్లా వైసిపి పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా తక్షణమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. దీనిపై తమ పార్టీ తరపున నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్,వైస్సార్సీపీ నాయకులు యరమాటి వెంకన్నబాబు ,ఎర్రగుంట అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## రేవు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్పర్సన్ రాణి...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ** మండపేట పట్టణం 1వ వార్డు పెద్ద కాలువ వంతెన వద్ద మున్సిపల్ సాధారణ నిధులతో జరుగుతున్న రేవు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రజల అవసరాలకు తగ్గట్లు మున్సిపల్ సాధారణ నిధులతో రేవు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్,మందపల్లి రవి కుమార్,డి. ఈ శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

## 'రేవంత్ పార్టీని వీడాలనుకుంటున్నారు'

**త్వరలో మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వం ఏర్పాటుచేసే యోచన**

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్**

**న్యూఢిల్లీ:** ఇటీవల నిర్వహించిన ఒక కార్యక్రమంలో 'నా స్కూల్ బీజేపీ, నా కాలేజీ టీడీపీ, నా ఉద్యోగం రాహుల్ దగ్గర' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం గుర్రుగా ఉందని, సీఎం పదవి నుంచి ఆయనను తప్పించాలనుకుంటోందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఒకవేళ అధిష్టానం ఆ నిర్ణయం తీసుకుంటే 25%-%30 మంది ఎమ్మెల్యేలతో రేవంత్ కాంగ్రెస్‌ను వీడేందుకు సన్నాహాలు చేస్తున్నారని, మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని, త్వరలో ఇది

## రాయవరంలో ఘనంగా ఏరువాక పూజోత్సవం




**కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ రైతులు ఉపయోగించుకోవాలి**

**మండల వ్యవసాయ అధికారి కే. ప్రభాకర్**

**రాయవరం,జూన్12, విశ్వం వాయిస్ న్యూస్,రిపోర్టర్** నాగరికత ఎంతగా ముందుకు సాగినా, నాగలి లేనిదే పని జరగదు, రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. మండల కేంద్రమైన రాయవరం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి పూజోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులను ఆర్థికంగా లాభదాయకం చేయాలని ఉద్దేశంతో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని రాయవరం రైతు సేవా కేంద్రంలో నిర్వహించామని పేర్కొన్నారు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందుగా రైతులందరికీ ఈ కార్యక్రమం నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు పడి అధిక దిగుబడులు రావాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు,వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంద న్నారు, ఈ సమయంలో తమ పొలాల్లో ఎద్దులకు నాగలి కట్టి దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ పాల్గొని ,ఏరువాక పౌర్ణమి చాలా మంచి రోజు అని రైతులకు సకాలంలో వర్షాలు వచ్చి చేపట్టిన ప్రతి పని కూడా బాగా జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు,లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తుందని వాటన్నిటినీ రైతులు అందిపుచ్చుకుని మంచి దిగుబడులు సాధించి రైతు ఆర్థికంగా వృద్ధి పొందాలని సూచించారు కార్యక్రమంలో జనసేన నాయకులు దేవిశెట్టి చిన్ని , లొల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు, జిల్లా వనరుల కేంద్రం ఏవో మనోహర్ రాయవరం మండల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ గూర్చి రాజమండ్రి జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కే.రాజశే ఖర్ రావు వివరిస్తూ దేశానికి రైతులే వెన్నుముక గా రైతుల కు, శాస్త్రవేత్తలకు ముఖాముఖిగా వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, పంటలలో సాంకేతిక పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులను సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు, కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల నుంచి వచ్చిన హెడ్ శాస్త్రవేత్త సంజయ్ మాట్లాడుతూ, వరిలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వనరుల కేంద్రం నుంచి ఎడిఎ రాజశేఖర్ మాట్లాడుతూ, వరి పంటలో ఎరువుల వినియోగం గురించి వివరిస్తూ ఖరీఫ్ పంటకు మోతాదుకు మించి యూరియా ఉపయోగించ రాదని, ప్రకృతి వైపరీత్యాలకు నేలకు వరిగే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ సూచించిన సలహాలను పాటించాలని తెలియ పరిచారు.

## విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత

**బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ ముగింపు సభలో మంత్రి సుభాష్**

**రామచంద్రపురంలో రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలు నిరహిస్తాం.జి చక్రవర్తి**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యతనిచ్చి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. రామచంద్రపురం లోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా మైదానంలో జరిగిన బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్ననాటి నుండే ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో జీవితానికి బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నిర్వాహకుల కోరిక మేరకు క్రీడా మైదానంలో విద్యుత్ లైటింగ్,త్రాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యకు సంబంధించి ఏ సమస్యలు వచ్చినా తాను ముందు ఉంటానని అన్నారు. ఆల్ ఇండియా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ గన్నమని చక్రవర్తి మాట్లాడుతూ గత ఏప్రిల్ 6న ఈ సమ్మర్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. రెండు నెలలపాటు 120 మంది విద్యార్థులకు బాస్కెట్బాల్ శిక్షణ అందించమన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మంత్రి సుభాష్ చేతుల మీదుగా క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉండవల్లి గోపాల్,వెటర్నరీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయలక్ష్మి,పిడి ఎం అప్పన్న,కూటమి నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు.




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం గోడి గ్రామంలో సిసి రోడ్డును అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం నూతన సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు , మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు , వేగిరాజు వెంకటరాజు , మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పచ్చిమాల ఏడుకొండలు , సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు , నడింపల్లి సుబ్బరాజు, వడ్డి ఎలిషారాజు ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం వక్కలంక గ్రామం జనసేన గ్రామ జన సేన పార్టీ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు తల్లి మృతి పట్ల ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ, తాటికాయల శ్రీనివాసరావు, వక్కలంక పితాని సూరిబాబు మాస్టారు, పితాని ఆదినారాయణమూర్తి , వక్కలంక గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ మూర్తి, వక్కలంక గ్రామ జన సేన పార్టీ ఉపాధ్యక్షుడు వాసంశెట్టి దుర్గారావు. తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల రమణమూర్తి , కొప్పిశెట్టి శ్రీనివాసరావు, కొలుకులూరి సత్తిబాబు , కుటుంబ సభ్యులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కొత్త పించన్లు ఎప్పుడూ ఇస్తారు...

**ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అన్నారు కదా...**

**కౌన్సిలర్ రవి కుమార్...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయినా ఇంకా కొత్త పించన్లు ఒక్కటి కూడా మంజూరు చేయలేదని మండపేట పుర పాలక సంఘం 8వ వార్డు కౌన్సిలర్, వైఎస్ఆ ర్సిపి మండపేట నియోజకవర్గ ఆర్ టి ఐ యాక్ట్ అధ్యక్షులు మందపల్లి రవికుమార్ ఆరోపిం చారు. గత వైసీపీ హయాంలో నిరంతర పింఛన్లు ప్రక్రియ కొనసాగేదని గుర్తు చేశారు. వికలాంగ, వితంతు, ఒంటరి మహిళ, చర్మకారులు, డప్పు కళాకారులు,హెచ్ఐవి, కిడ్నీ డయాలసిస్ పెన్షన్లు కోసం దరఖాస్తు చేసి ఏడాదిగా నిరీక్షిస్తున్నారని పేర్కొన్నారు. సదరన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, కళ్ళు గీత కార్మిక పెన్షన్లు, అన్ని రకాల పెన్షన్లు రాకపోవడంతో ప్రజలు అనేక బాధలతో ఇబ్బంది పడుతున్నారనీ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు అందజేస్తామని చెప్పిన మాట ఏమైందనీ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ హయాంలో నేర వివరాలు ఇప్పటి వివరాలు తీసుకు రండీ...

**చైర్ పర్సన్ రాణి కు ఎమ్మెల్యే వేగుళ్ళ విన్నపం...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్... రిపోర్టర్ అన్సారీ...** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయని మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి చేసిన ఆరోపణలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తిప్పికొట్టారు. గత వైసీపీ ప్రభుతంలో మహిళలపై జరిగిన దాడులకు సంబంధించిన వివరాలు, ఇప్పటి వివరాలు తీసుకువస్తే ఆమె చేసిన ఆరోపణలపై చర్చకు సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే వేగుళ్ళ తెలియజేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం 12 జూన్ 2025
www.viswamvoice.com



## మంచి నీటి పైపు లైన్ మరమ్మతులు, నీటిని పొదుపుగా వాడుకోవాలి

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం పురపాలక సంఘ పరిదిలో వెల్ల మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ నుండి ప్రజలకు సరఫరా చేయు రక్షిత మంచినీటి మైన్ పైపు లైన్ ద్రాక్షారామ రోడ్డు పెద్ద వంతెన వద్ద లీకేజి ఏర్పడుట వలన మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.పైపు లైన్ తిరిగి పున:రుద్దరించేంత వాటర్ సరఫరా విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.అంతరాయమును ప్రజలు గుర్తించి, సాయంత్రం సమయంలో విడుదల అయ్యే మంచినీటిని పొదుపుగా వాడుకొనవలసినదిగా పట్టణ ప్రజలకు రామచంద్రపురం పురపాలక సంఘ కమిషనరు చూసించారు.

## ఏడాది పాలనపై రావులపాలెంలో జరిగే విజయోత్సవ ర్యాలీ ను జయప్రదం చేయండి

**పిలుపునిచ్చిన... మేడపాటి కాసు పెద సుబ్బిరెడ్డి**



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం జూన్ 11, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజారంజక పాలనకు గుర్తుగా రావులపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, బీజేపీ ఇంఛార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ, కూటమి నేతల ఆధ్వర్యంలో జరిగే విజయోత్సవ ర్యాలీ ను జయప్రదం చేయాలని మేడపాటి కాసు పెద సుబ్బిరెడ్డి కోరారు. 12వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు రావులపాలెం కళా వెంకట్రావు విగ్రహం ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు కార్యకర్తలు ఎన్డీయే కూటమి నాయకులు అత్యధికంగా పాల్గొని ర్యాలీ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాసు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియపరిచేందుకు రావులపాలెం లో భారీ విజయోత్సవ ర్యాలీ కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసామని వెల్లడించారు. రావులపాలెం లో జరిగే సంబరాల్లో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సెలవులు ముగిసాయి, నేటి నుండి బడిబాట



**రాయవరం,జూన్12,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవులు బుధవారంతో ముగిసాయి, నేటి నుండి అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు తెరుచుకోనుండగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బడులు తెరుచుకున్న మొదటి రోజే విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అందించనున్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో విద్యాశాఖ అధికారులు అన్ని విధాలుగా సిద్ధపడినట్లు తెలిపారు

## రాయవరం గ్రామ ఎన్డీఏ కూటమి నాయకుల విజయోత్సవ ర్యాలీ.

**ఎమ్మెల్యే వేగుళ్ళ.. నేడు రాయవరం పర్యటన**



**రాయవరం,జూన్ 12, విశ్వం వాయిస్ న్యూస్, రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించి, సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా జూన్ 12 గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరావు ఆధ్వర్యం లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించను న్నట్లు రాయవరం గ్రామ ఎన్డీఏ కూటమి కార్యకర్తలు తెలిపారు, ఈ ర్యాలీ మండపేట టీడీపీ కార్యాలయం నుండి ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై మండపేట బస్టాండ్ సమీపంలో గల శ్రీ సూర్య కన్వెన్షన్ హాల్ వరకూ జరుగుందని అనంతరం నహ సమావేశం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. అనంతరం రాయవరం గ్రామంలో ఇటీవలే హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబ్రరీ , ప్రైవేట్ హాస్పిటల్ ను ప్రారంభిస్తారని తెలిపారు.

## గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు గ్రామపంచాయతీ రెడ్డివారిపాలెంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా ట్యాంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ల సహకారంతో రెడ్డివారిపాలెంలో మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కు మరియు పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి శ్రీనివాస్ తాళ్ళరేవు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పెన్షన్లు తొలగిస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం

**దివ్యాంగ హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం చేలికాని రామారావు భవనం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల దివ్యాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు పలివెల రాజు ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆత్మగౌరవ సదస్సు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు హాజరైనారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ల తనిఖీ పేరుతో కూటమి ప్రభుత్వం దివ్యాంగ పెన్షన్లు రద్దు చేయడానికి కుట్ర పన్నుతుందని,దివ్యాంగ పెన్షన్లు తొలగిస్తే దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో అమరావతి ముట్టడిస్తామని దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దివ్యాంగ బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,అలానే దివ్యాంగులకు ఆరోగ్య భీమా ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని కోరారు.దివ్యాంగుల సహాయ సంచాలకుల కార్యాలయం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేసి దివ్యాంగుల సహాయ సంచాలకులను నియమించాలని, దివ్యాంగులకు 35 కేజీల బియ్యం కార్డులను మంజూరు చేయాలన్నారు.మూడు చక్రాల మోటార్ సైకిల్ వాహనాలు వెంటనే పంపిణీ చేయాలని, దివ్యాంగులకు ఇంటి స్థలాలు రిజర్వేషన్ ప్రకారం వర్తింప చేయాలని తెలిపారు.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కొల్లి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎచ్ ఎంప్లాయిస్ చేసి చైర్మన్ సూరంపూడి మాణిక్యాలరావు, దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్, రామచంద్రాపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు బంటు సత్య,దివ్యాంగుల హక్కుల వేదిక లీగల్ సెల్ కన్వీనర్ దోమ్మలపాటి సత్యనారాయణ,ఈత సూరిబాబు,కాదా శ్రీను, టైలర్ శ్రీను నాగరత్నం, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కుడిపూడి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**తాళ్లరేవు, పి మల్లవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పత్తి గొంది గ్రామానికి చెందిన మాజీ ఏఎంసి చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ తనయుడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన స్వగృహంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు అభిమానులు మాట్లాడుతూ కుడిపూడి శ్రీనివాస్ తండ్రికి తగ్గ తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని, సమాజ సేవ కోసం పరితపించే వ్యక్తి అని పలువురు అన్నారు. పుట్టినరోజు సందర్భంగా అధిక సంఖ్యలో అభిమానులు శ్రీనివాస్ ను కలిసి బర్త్ డే విషెస్ తెలియజేశారు. పలువురు భార్య కేకులను తీసుకువచ్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు, ఆయన సమక్షంలో కేకులు కట్ చేయించారు. జన్మదినం సందర్భంగా శ్రీనివాసుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.

# పోలేకుర్రు గ్రామ కమిటీ నియామకం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలోని పోలేకుర్రు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక బుధవారం మండల ఇన్చార్జులు ధూళిపూడి వెంకటరమణ (బాబి) జక్కల ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకటరేవుగ్రామానికి చెందిన వడ్లమూరి సతీష్ అధ్యక్షులుగా, తోటపేట గ్రామానికి చెందిన సాధనాల వెంకట శివరామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. సీనియర్ నాయకులు, పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు మరియు సీనియర్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కల ప్రసాద్ బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), నిమ్మకాయలు మూర్తి, సాధనాల వెంకట శివరామకృష్ణ, వడ్లమూరి సతీష్, సాధనాల ప్రసాద్, జని పల్లి ఈశ్వరరావు, రేవు గోవరాజు, పోల్నాటి సుభాష్, దున్న సింహాద్రి, పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలను అభినందించారు.

# జేఎన్టీయూకేలో అంతర్గత బదిలీలు.

**కాకినాడ విశ్వం వాయిస్ న్యూస్:** జెఎన్టియుకె యూనివర్శిటీలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్కే. ప్రసాద్ అంతర్గత బదిలీలు చేశారు. యూనివర్శిటీలోని డైరెక్టరేట్లను పునర్ వ్యవస్థీకరిస్తూ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ బుధవారం ఉత్తుర్వులు జారీ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ %ఢ% టెక్నాలజీ (ఐఎస్టి)కు ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.టి. కృష్ణను నియమించగా ఇప్పటి వరకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ. ఏ. ఎం. ప్రసాద్ను రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఐటి, ఓఎల్ %ఢ% ఓడిఎల్కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా. కె. సహదేవయ్యను నియమించగా ఇప్పటివరకు ఐటి %ఢ% ఇన్ఫ్రా డైరెక్టర్గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.పి.ఎస్.ఎన్. చక్రవర్తిని రిలీవ్ చేశారు.డైరెక్టరేట్ ఆఫ్ కార్పొరేట్, అలూమ్ని %ఢ% ఇంటర్నేషనల్ రిలేషన్స్ (సిఎఐఆర్)కు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ. స్వర్ణకుమారిను నియమించగా ఇప్పటివరకు అలూమ్ని రిలేషన్స్ స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ. ఎన్.మోహన్రావును రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఐక్యూఏస్ %ఢ% కెపాసిటీ బిల్డింగ్కు ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.కె. రవీంద్రను నియమించగా ఇప్పటివరకు ఐక్యూఏసి డైరెక్టర్ బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ. ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్ను రిలీవ్ చేశారు.డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా. ఏ. కృష్ణమోహన్ను నియమించారు.డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ %ఢ% సెట్సు సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. కె. రామును నియమించారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎస్ఆర్ఐఐసికు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.ఏ. గోపాలకృష్ణను నియమించగా ఇప్పటివరకు ఆర్%ఢ%డి డైరెక్టర్ బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.వి.రవీంద్రను రిలీవ్ చేశారు. డైరెక్టరేట్ అఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ)కు ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ %ఢ% ఇన్చార్జి డిఇగా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.జి. పద్మజా రాణిను నియమించారు.డైరెక్టరేట్ ఆఫ్ అఫిలియేషన్స్ %ఢ% లీగల్ మ్యాటర్స్కు ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా. ఎన్. బాలాజీను నియమించగా ఇప్పటివరకు డైరెక్టర్, అకడమిక్ ఆడిట్ (డిఏఏ)గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ. జి. ఏసురత్నం రిలీవ్ చేశారు.డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్ కు సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ %ఢ% ఐక్యూఏసి డైరెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ. ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్ను నియమించగా ఇప్పటివరకు డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్ (డిఏపి)గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రొ.బి.బాలకృష్ణను రిలీవ్ చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్లుగా నియమితులైన అధికారులకు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ఎకె. ప్రసాద్, రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్టి ప్రొ.డి. కోటేశ్వరరావులు, టీచింగ్ %ఢ% నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు

**న్యూ ఢిల్లీ :** దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్లో 114 కేసులు వెలుగు చూశాయి. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,223 కేసులు యాక్టివ్గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459), ఉత్తరప్రదేశ్ (229), హిమాచల్ ప్రదేశ్లో రెండు కేసులు, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు యాక్టివ్గా ఉంది.

## తెలుగుదేశం గ్రామకమిటీలను నియమించిన క్లస్టర్ ఇన్చార్జిలు

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు మండల పరిధిలోని పి మల్లవరం పంచాయతీ మరియు పోలేకుర్రు పంచాయతీలలో బుధవారం గ్రామ కమిటీ ల ఏర్పాటు సమావేశం జరిగింది. పి మల్లవరం, పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలకు తెలుగుదేశం కార్యకర్తలు వారు పార్టీకి చేసిన సేవలకు గాను గ్రామ కమిటీ అధ్యక్షులను సభ్యులను నియమించారు. పార్టీకి పార్టీ గెలుపునకు ముందు నుండి సేవలు అందించిన వారికి మాత్రమే ఈ కమిటీల్లో అవకాశం ఇచ్చే విధంగా వ్యూహరచనలు తెలుగుదేశం సీనియర్ నేతలు చేశారు. ఈ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం గ్రామ కమిటీల నిర్వహణ జరిగింది. గ్రామ కమిటీల నియామకానికి మండల సీనియర్ నాయకులు మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, కట్ట త్రిమూర్తులు, ధూళిపూడి బాబి, జక్కల ప్రసాద్ బాబు, వడ్లమూరి సతీష్, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, ఊడా రాంబాబు, జనిపల్లి ఈశ్వరరావు, రేవు గోవరాజు, పోలినాటి సుభాష్, మూర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలింతలకు పౌష్టికాహారం అందజేత




**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన తాళ్ళరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బుధవారం లయన్స్ క్లబ్ ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార భోజనం అందజేశారు. లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి బుధవారం బాలింతలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం మొదలుపెట్టి 113వ బుధవారం అని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. సుమారుగా 50 మంది గర్భిణీ స్త్రీలకు ఆహారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శుక్రవారం క్రింది గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలో శుక్రవారం 33/11కేవీ కోరుకొండ సబ్ స్టేషన్ పరిధిలో మరమత్తులు నిమిత్తం ఈ గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో కోరుకొండ మండలంలోని పశ్చిమ గోన గూడెం, జంబూపట్నం, కోరుకొండ, కాపవరం శ్రీరంగపట్టణం,మునగాల,కోటీ, కోటికేశవరం, బుల్లెద్దుపాలెం,గాదరాడ, కనుపూరు, రాజవరం గ్రామాలకు వార్షిక మరమ్మతు నిమిత్తం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, విద్యుత్ వినియోగదా రులు అవగతం చేసుకొని సహకరించాలన్నారు.

# ప్రత్తిపాడులో రూ. 10 కోట్ల కార్యక్రమాలకు శ్రీకారం







**– ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వెల్లడి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ ఒక్క రోజే రూ. 10 కోట్లతో వివిధ సామాజిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గంలో ఎంపీ. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బుధవారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిపాడులో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. రాచపల్లి అడ్డు రోడ్డు వ్యవసాయ క్షేత్రంలో జిల్లా వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన ఏరువాక పౌర్ణమిలో విత్తనాలు చల్లి, నాగలి చేత పట్టి పొలం దున్ని, ఏరువాక పౌర్ణమిని ప్రారంభించారు. ఇక్కడి విత్తనాల ప్రదర్శనను తిలకించారు. లబ్ధిదార్లకు విత్తనాలను పంపిణీ చేశారు. ధర్మవరంలో రూ. 36 లక్షలతో నిర్మించిన మూడు అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయం ఎదుట మండల ప్రజా పరిషత్తు నిధులు రూ. 20 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. తిరుమాలి అడ్డు రోడ్డు నుండి తిరుమాలి వరకు రూ. 78 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. లింగంపర్తిలో నాబార్డ్ నిధులతో నిర్మించనున్న లింగంపర్తి – తిమ్మాపురం రహదారికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానికంగా నిర్మించిన గోశాలను ప్రారంభించారు. రుద్రవరంలో రూ, 10 లక్షలు, సిరిపురంలో మరో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. స్థానిక గోశాలను ప్రారంభించి పశువులకు ఆహారం అందించారు. అలాగే శంఖవరం మండలంలో కత్తిపూడి జాతీయ రహదారి నుంచి వజ్రకూటం వరకూ ఉన్న 4.5 కి.మీటర్ల రోడ్డుపై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో బాలుర వసతి గృహాలను ఒక్కోదాన్నీ డి.ఎం.ఎఫ్ నిధులు రూ. 59 లక్షలతో నిర్మించగా ఈ భవనాలను ఎంపీ ఉదయ్ శ్రీనివాసుతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. అలాగే రౌతులపూడి మండలం నామగిరి నరేంద్రపట్నంలో ఒక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆయా గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఎన్.డి.ఏ. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. నియోజవర్గంలో ఇప్పటికే రూ. 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామని అన్నారు.. ఈ రోజు కూడా సుమారు 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసాన్నారు. సిసి రోడ్లు బిటి రోడ్లు. అంగన్వాడి భవనాలు, గోశాలల నిర్మాణాలు ప్రారంభం, శంఖుస్థాపనలు చేసామన్నారు. భవిష్యత్తులో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, జిల్లా తంతి సమాచార సలహా మండలి సభ్యుడు మేకల కృష్ణ, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సింగిలిదేవి సత్తిరాజు, జనసేన పార్టీ శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్, మండల ఉపాధ్యక్షులు తలపంటి అప్పారావు (బుజ్జి), ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, ఎన్డీఏ కూటమి శ్రేణులు, ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్వాస మీద ధ్యాస ఏకాగ్రతతో యోగాభ్యాసం సఫలం

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఉవాచ**

**విజయవంతమైన యోగభారత్ ఫౌండేషన్ యోగాంధ్ర సభ**





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అభిరుచి ఉన్న ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ ఓ అర్థం గంట సేపు యోగా సాధన చేసైతే మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమౌతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. యోగా ఎవరికి వారుగా చేయాల్సిందేనని, శ్వాస మీద ధ్యాస, సంపూర్ణ ఏకాగ్రతతో సాధన చేస్తేనే యోగాభ్యాసం సఫలం అవుతుందని ఆమె వివరించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యోగాంధ్ర పేరుతో ఏర్పాటు చేసిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని యోగభారత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యోగా రత్న, యోగా గురువు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు సారధ్యంలో యోగా భారత్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు పర్యవేక్షణలో ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని వినాయక మారుతి వర్తకుల సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం 4 నుండి 8 గంటల వరకు యోగా శిక్షణను, యోగాంధ్ర సభను వందలాది మంది ప్రజల భాగస్వాంతో విజయవంతంగా నిర్వహించారు. జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, యోగా భారత్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగించారు. మన భారతీయ సంస్కృతీ సంప్రదాయ యోగాను చరిత్రలో నిలిచిపోయే విధంగా చేయాలని మన భారత ప్రధాని నరేంద్ర మోడీ తలంచారు. అంతే కాకుండా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అమలు చేయాలని 21 జూన్ 2014 న ఐక్యరాజ్య సమితిలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఆ తీర్మానాన్ని దాదాపుగా 175 దేశాలు బలపరచాయి. దీంతో ఆ నాటి నుంచి ప్రతీ ఏడాదీ జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సంప్రదాయంగా నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.డి.ఏ. ప్రభుత్వం కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలంచిందని ఎమ్మెల్యే సత్యప్రభ వెల్లడించారు. అందులో భాగంగానే ఈ నెల 4 నుంచి యోగాకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తూ, యోగాంధ్రా ర్యాలీలను నిర్వహిస్తూ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నా మన్నారు. యోగా విధానం మన పురాతన ఆరోగ్య శాస్త్రం. యోగా చేస్తేనే మనుషులు యోగ్యులు ఔతారని, యోగా వల్ల రోగ నిరోధక శక్తి, రోగ నివారణా శక్తి సమకూరుతుందని, శరీరంలో రోగ నిరోధక శక్తి లేకనే కరోనా కాలంలో వందలాది మంది మరణించారని యోగా గురువు జ్యోతుల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యోగా అంటే థెరపిటిక్ యోగా అని, పతంజలి మహర్షి తయారు చేసిన అష్టాంగ యోగ విధానాన్నే యోగా అంటారనీ, ప్రతీ ఒక్కరూ విధిగా రోజూ అరగంట యోగా చేయాలనేది విజ్ఞప్తి కాదని, అదొక ఆజ్ఞ అని ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రోగ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని యోగా గురువు జ్యోతుల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎం.ఏ. యోగా విద్యను అభ్యసించి 24 ఏళ్లుగా యోగా సాధన చేస్తూ స్థానికంగా ముఖా ముఖీగానూ, అంతర్జాతీయంగా అంతర్జాలంలోను ఉచిత యోగా శిక్షణ తరగతులను గత కొన్ని ఏళ్లుగా తమ యోగా భారత్ ఫౌండేషన్ ద్వారా చేపడుతూ ఉన్నామనీ, అలాగే స్వచ్ఛ గొల్లప్రోలు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామనీ, వీటి నిర్వహణ, విజయం వెనుక యోగా భారత్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ సంపూర్ణ ఆర్థిక, హార్థిక సహాయ, సహకారాలు ఉన్నాయని యోగా గురు జ్యోతుల నాగేశ్వరరావు శ్రీనివాస్ ను సభాముఖంగా కొనియాడారు. యోగా గురించి ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, జిల్లా తంతి సమాచార సలహా మండలి సభ్యుడు మేకల కృష్ణ, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సింగిలిదేవి సత్తిరాజు, జనసేన పార్టీ శంఖవరం మండల అధ్యక్షులు గాబు సుభాష్, మండల ఉపాధ్యక్షులు తలపంటి అప్పారావు (బుజ్జి), ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్ ప్రసంగించారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ, కత్తిపూడి మాజీ సర్పంచ్ పెండ్యాల ఎల్లాజీరావు, సాయిప్రియా సేవా సమితి ఛైర్మన్ జ్యోతుల గంగాభవాని, యోగా భారత్ ఫౌండేషన్ సభ్యులు, స్వచ్ఛ గొల్లప్రోలు బృందం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఎన్.డి.ఏ. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇలాంటి ప్రధానిని చూడలేదు..

**బెంగళూరు:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారని అన్నారు. దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారని ఆరోపించారు. కర్ణాటకలోని కలబురగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల నివాసాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. దీనిపై ఎదురైన ప్రశ్నకు ఖర్గే స్పందించారు. “కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. మా ఎంపీపై ఆరోపణలు చేసి దాడులు చేయిస్తోంది. కానీ, హస్తం పార్టీలో ఎలాంటి చీలిక రాలేదు. మేమంతా ఐక్యంగా ఉన్నాం” అని ఖర్గే బదులిచ్చారు.

**ఇలాంటి ప్రధానిని చూడలేదు..**

“11 ఏళ్ల మోదీ పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. మరెన్నో అబద్ధాలతో దేశ యువతను మోసం చేశారు. ఇన్నేళ్లలో ఆయన ప్రభుత్వం 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో అబద్ధాలు చెప్పి, యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు. ఇప్పుడు మోదీని చూస్తున్నా. ఆయనకు ప్రజల గురించి ఆలోచన లేదు” అని ఆరోపించారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచడాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. “లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి కేటాయించాలని గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. కానీ, మోదీ సర్కార్ మాత్రం దాన్ని విస్మరించింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనకడుగు వేస్తోంది. ఈ విషయంపై మోదీకి ఎన్నో సార్లు లేఖ రాశాను. కానీ, ఏ మాత్రం దీని గురించి పట్టించుకోలేదు. ఆయనకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని దీన్ని బట్టి అవగతం అవుతోంది. ” అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల సమస్యలపై రాహుల్ ఆవేదన.. ప్రధాని మోదీకి లేఖ

**ఢిల్లీ:** దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈబీసీల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను తగిన సమయంలో అందించి, విద్యార్థులను ఆదుకోవాలని రాహుల్ కోరారు. దేశంలోని దళిత, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని రాహుల్ ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల వారికి పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన తప్పుబట్టారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన 90 శాతం మంది విద్యార్థుల విద్యకు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని గాంధీ మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల బీహార్‌లోని దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌ను తాను సందర్శించినప్పుడు అక్కడి అపరిశుభ్రమైన టాయిలెట్లు, అసురక్షిత తాగునీరు, మెస్ సౌకర్యాలు లేకపోవడం, లైబ్రరీలు, ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడాన్ని చూసినప్పుడు తనకు బాధ కలిగిందన్నారు. అలాగే అణగారిన వర్గాల విద్యార్థులకు పోస్ట్–మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించడంలో ఆలస్యం జరుగుతున్నదన్నారు. అక్కడి స్కాలర్‌షిప్ పోర్టల్ మూడు సంవత్సరాలుగా పనిచేయడంలేదని, 2021–22లో ఏ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ లభించలేదని రాహుల్ పేర్కొన్నారు. ఇటువంటి వైఫల్యాలు దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందకపోతే , దేశం అభివృద్ధి చెందదనే విషయాన్ని అందరూ అంగీకరిస్తారని తాను భావిస్తానని ఆ లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు.




కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయ బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతోందని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు.పాఠశాల విద్య ప్రాంతీయ ఉప సంచాలకులు జి నాగమణి పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఆధ్వర్యంలో స్కూలు అసిస్టెంట్ బదిలీలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించారు.బుధవారం 500మంది ఉపాధ్యాయులకు ఖాళీల లభ్యతను పరిగణనలోకి తీసుకుని వారు కోరుకున్న చోటకు బదిలీలు చేసి వెనువెంటనే ఉత్తర్వులు జారీచేశారు.ఈ ప్రక్రియ మరో మూడు రోజుల పాటు కొనసాగుతుంది.ఉపాధ్యాయ బదిలీలు వెబ్ ఆప్షన్ ద్వారా కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం నుంచి బదిలీలు ప్రక్రియ చేపట్టారు.బదిలీలకు ఉపాధ్యాయ సంఘాలు సహాయ సహకారాలు అందించాయి. బదిలీల పట్ల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు, సిబ్బంది ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ బస్సు పాసుల జారీకి ఏర్పాట్లు..

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** పాఠశాలలు పునఃప్రారంభం నేపథ్యంలో విద్యార్థుల బస్సు పాసుల జారీకి తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎమ్. శ్రీనివాస రావు తెలిపారు. బస్ స్టేషన్ లోని బస్ పాస్ కౌంటర్లు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పని చేస్తాయని పేర్కొన్నారు.

బస్ పాస్ కావాలంటే ఇవి తప్పనిసరి..

విద్యార్థులు / విద్యా సంస్థలకు సూచనలివి:

https://bus pass online.apsrtconline.in /నమోదు చేసుకుని, దరఖాస్తు ఫారం ప్రింట్ తీసుకోవాలి. ఈ దరఖాస్తు పై సంబంధిత పాఠశాల ప్రిన్సిపల్ లేదా ప్రధానోపాధ్యాయుడితో సంతకం చేయించి.. స్టాంప్ వేసి దానిని సంబంధిత డిపో కార్యాలయానికి సమర్పించాలి. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్కుల జాబితా జిరాక్స్ కాపీను తప్పనిసరిగా జత చేయాలి. విద్యార్థి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలి. తరగతుల వారీగా విద్యార్థుల అడ్మిషన్ జాబితాను ప్రిన్సిపల్/ ప్రధానోపాధ్యాయుడి సంతకంతో సంబంధిత డిపో మేనేజర్ కార్యాలయానికి అందజేయాలి. అలా చేయని పక్షంలో ఆ విద్యా సంస్థ విద్యార్థులకు బస్సు పాస్ లు జారీ చేయరు. 12 ఏళ్ల లోపు బాలురు, 18 ఏళ్లలోపు బాలికలు (10 వ తరగతి వరకు) ఉచిత బస్సు పాస్ తో పాటు స్టూడెంట్ జనరల్ బస్సు పాస్ (సంవత్సరం, త్రైమాసికం /నెలవారీ) పొందవచ్చు అని తెలియజేశారు.

## కాపవరం రైస్ మిల్లు బాధితులకు నష్టపరిహారం అందజేత- తెలగంశెట్టి.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని కాపవరంలో ఏప్రిల్ 12వ తేదీన సూర్య మహాలక్ష్మి మోడరన్ రైస్ మిల్లులో విద్యుత్ కారణంగా జాజుల వెంకన్న, ఆకుల శ్రీరామ్, బలసాని సత్యనారాయణ మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సంఘటన స్థలానికి విచ్చేసి గ్రామస్తులు, యాజమాన్యం ఆధ్వర్యంలో చర్చించి, బాధిత కుటుంబాలకు భరోసాగా యాజమాన్యం ఒక్కొక్క కుటుంబానికి 15లక్షల రూపాయలు ఇవ్వడానికి ఒప్పందం చేశారని తెలగంశెట్టి తెలిపారు. దీనిలో భాగంగా రైస్ మిల్లు అధినేత బీశెట్టి గణపతి గతంలో ఒక్కొక్క కుటుంబం లక్ష రూపాయలు ఇవ్వగా, బుధవారం ఒక్కొక్కరికి ప్రస్తుతం రెండు లక్షల రూపాయల చెక్కుతో పాటు ఆగస్టులో మరో 13లక్షల రూపాయల చెక్కును మృతుల కుటుంబాలు ముగ్గరికి గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా టిఆర్టియుసి నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ జాజుల రాము మాట్లాడుతూ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చొరవతోనే బాధితులకు న్యాయం జరిగిందని, ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ, రైస్ మిల్లు అధినేత బీశెట్టి గణపతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వల్లేపల్లి శ్రీనివాస్, మారిశెట్టి రమణ, వల్లేపల్లి దుర్గారావు, ఆంజనేయులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో లూటీ...

లాస్ ఏంజిల్స్ : అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

గురువారం 12 జూన్ 2025
www.viswamvoice.com





# బ్రెస్ట్ క్యాన్సర్ ఎలా గుర్తించాలి?



ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్. అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్.. ఇదో భయంకర మహమ్మారిగా మారి ప్రజల్ని వెంటాడుతోంది. ప్రస్తుతం చాలా మంది ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇది ఎప్పుడు ఏ రూపంలో ఎవరినీ ఎటాక్ చేస్తుందో తెలియకుండా భయపెడుతోంది. కానీ, క్యాన్సర్ అనేది ముందుగానే గుర్తించగలిగితే, సమర్థవంతమైన చికిత్స ద్వారా పూర్తిగా తగ్గించవచ్చు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ (స్తన్య గ్రంధి క్యాన్సర్). అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.కారణం లేకుండా అకస్మాత్తుగా బరువు తగ్గడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణం. రోజుల వ్యవధిలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోతే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. స్తనాలు గట్టిపడటం, ఎర్రగా మారడం లేదా అసాధారణ వేడిని అనుభూతి చెందడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, రొమ్ములలో గడ్డలు, చనుమొనలో మార్పులు, చనుమొన నుండి డిశ్చార్జ్ లేదా చర్మంపై ఎరుపు, దద్దుర్లు వంటివి రొమ్ము క్యాన్సర్ లక్షణాలు కావచ్చు అంటున్నారు. రొమ్ములపై నిరంతర దురద లేదా గాయం కనిపించడం బ్రెస్ట్ క్యాన్సర్ మరో లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, స్తన పరిమాణంలో మార్పులు రొమ్ము క్యాన్సర్ లక్షణం కావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా ఒక రొమ్ము పరిమాణం పెరగడం లేదా ఆకారంలోకి మారడం కూడా బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా చెబుతున్నారు. చంకలో లేదా కాలర్‌బోన్ దగ్గర వాపు ఉంటుంది. రొమ్ము క్యాన్సర్ ఆ ప్రాంతంలోని శోషరస గ్రంథులకు వ్యాపిస్తుంది. కాబట్టి రొమ్ము, చుట్టు పక్కల ప్రాంతాల్లో వాపు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు

# గట్ హెల్త్ బాగుండాలంటే!



మన శరీరంలో దాదాపు 70 శాతం రోగనిరోధక శక్తికి పేగులే కేంద్రంగా ఉంటాయి. అందుకే పేగులు ఆరోగ్యంగా ఉండటం అంటే మన శరీరం మొత్తానికి ఆరోగ్యంగా ఉండటానికి బలమైన ఆధారం. పేగుల ఆరోగ్యం బాగుంటే మన శరీరానికి వ్యాధులను తట్టుకునే శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. మన శరీరంలోని జీర్ణవ్యవస్థలో రకరకాల సూక్ష్మజీవులు ఉంటాయి. వీటిలో బాక్టీరియా, ఫంగస్, వైరస్ లాంటి జీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవుల సముదాయాన్ని గట్ మైక్రోబయోమ్ అని పిలుస్తారు. వీటి సమతుల్యత పేగు ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది బలహీనపడితే జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు, మానసిక సమస్యలకూ దారితీస్తుంది. ఆరోగ్యంగా ఉన్న పేగు ప్రతిదాన్నీ సమర్థంగా జీర్ణిస్తుంది. శక్తివంతమైన పోషకాలను శరీరానికి అందించి మలాన్ని బయటకు పంపే పనిలో కీలకంగా పనిచేస్తుంది. అలాగే మన శరీరంలో హార్మోన్ల సమతుల్యతకు అవసరమైన సెరోటొనిన్ అనే నరాల రసాయనం కూడా పేగులే ఉత్పత్తి చేస్తాయి. అందుకే పేగులను రెండవ మెదడు అని కూడా అంటారు. పేగుల ఆరోగ్యం బాగాలేకపోతే గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు రావడానికి అవకాశం ఉంటుంది. ముందురోజు వండిన అన్నాన్ని నీటిలో నానబెట్టి రాత్రంతా ఉంచి మరునాడు తినడం. ఇలా చేయడం వల్ల ఆ అన్నంలో సహజంగా ప్రోబయోటిక్స్ ఏర్పడతాయి. ఈ ఆహారం పేగులోని మంచి బాక్టీరియాను పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తరచుగా తీసుకుంటే పేగు వ్యవస్థ బలపడుతుంది. మజ్జిగలో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా ఉంటాయి. పెరుగు నుంచి వెన్న తీసేసిన తర్వాత మిగిలేది మజ్జిగ. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే లాక్టోబాసిలస్ అనే బాక్టీరియా మన పేగులకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది, శరీరాన్ని చల్లబరుస్తుంది. ఆరోరూట్ కంద.. ఇది పసుపు రంగులో ఉండే ఒక రకమైన కందమూలం. దీని ముద్దను కంజీలా తయారు చేసి తాగడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది తేలికగా జీర్ణమయ్యే పదార్థం కావడంతో పేగులు బలపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి తేలికగా శక్తిని అందిస్తుంది. ఈ మూడు ఆహారాలను మన రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటే పేగులలో ఉన్న చెడు బాక్టీరియా తగ్గి మంచి సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో పేగులు పూర్తిగా శుభ్రం అవుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది శరీర ఆరోగ్యాన్ని మొత్తం మెరుగుపరిచే ప్రక్రియ అవుతుంది. ఈ చిన్న చిన్న మార్పులతో మన శరీరాన్ని, పేగులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# గంజి నీళ్లు పారబోస్తున్నారా?




గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది. అన్నం వండిన తరువాత వచ్చే గంజితో అనేక లాభాలున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రైస్ వాటర్ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గంజిలో అమైనో ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఈ రైస్ వాటర్‌ను జుట్టుకు అప్లై చేయడం వల్ల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. గంజి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తల చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. గంజి నీళ్లు స్కాల్ప్‌పై ఉండే మలినాలను తొలగించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రైస్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తుంది. నల్లని నిగారించే జుట్టు కోసం తరుచూ గంజిని అప్లై చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.బియ్యం నీళ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలపై దురద, డ్రై స్కాల్ప్ సమస్యలను తగ్గిస్తాయి. దీంట్లో విటమిన్లుంటాయి. ఇవి జుట్టును మాయిశ్చరైజ్ చేస్తాయి. సిల్కీగా, ఆరోగ్యంగా తయారు చేస్తాయి. మాడు దురదతో పాటూ చుండ్రు కూడా తగ్గిస్తుంది. సీబమ్ ఉత్పత్తిని నియంత్రించి మాడు పొడిబారకుండా మరీ జిడ్డుగా కాకుండా చేస్తుంది. బియ్యం నీళ్లలో ఉండే స్టార్చ్ వల్ల పేల సమస్య కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. రైస్ వాటర్‌లో ఉండే ఇనాసిటోల్ జుట్టు రాలడాన్ని తగ్గించి కుదుళ్లను బలంగా తయారు చేస్తుంది. గంజి నీళ్లు జుట్టులో తేమ పోకుండా చూసుకుంటాయి. గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.

# పోషక ఖజానా పర్పుల్ క్యాబేజీ..



పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రతి సీజన్‌లో వచ్చే ప్రత్యేక కూరగాయలలో క్యాబేజీ ఒకటి. ఇది ఆరోగ్యానికి ఔషధ నిధిలా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, దాదాపు అందరూ ఆకుపచ్చ క్యాబేజీని ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ, చాలా తక్కువ మందికి మాత్రమే ఊదా రంగు క్యాబేజీ, దాని ఉపయోగాల గురించి తెలిసి ఉంటుంది. కానీ, ఇందులో పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు ఐరన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు తగ్గడం నుండి ఆర్థరైటిస్, అల్సర్ల వరకు సమస్యలలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి క్యాబేజీ కంటే పర్పుల్ క్యాబేజీలో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడానికి ఇది తినడం మంచిది. ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, కె, ఎ, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్, మెగ్నీషియం వంటివి పర్పుల్ క్యాబేజీలో ఉంటాయి. పోషకాలు నిండిన పర్పుల్ క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను తగ్గిస్తుంది. పర్పుల్ క్యాబేజీలో ఉండే విటమిన్ సి, కె, కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# బొప్పాయి తిని గింజలు పారేస్తున్నారా?



బొప్పాయి పండు ఆరోగ్యానికి ఎంతో మంచిదని మనందరికీ తెలుసు. అయితే చాలా మంది ఆ పండు తిన్న తర్వాత దాని విత్తనాలను పనికిరానివిగా భావించి పడేస్తూ ఉంటారు. కానీ ఆయుర్వేదం ప్రకారం.. ఈ విత్తనాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బొప్పాయి విత్తనాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి సంబంధించిన అనేక సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. జీర్ణ సమస్యలకు మంచి పరిష్కారం.. బొప్పాయి విత్తనాలు జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తాయి. అధిక గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలపై ఇవి బాగా పనిచేస్తాయి. 1 లేదా 2 విత్తనాలను మెత్తగా నలిపి 1 గ్లాసు గోరువెచ్చని నీటిలో కలపాలి. భోజనం తర్వాత రోజుకు ఒకసారి తాగితే జీర్ణవ్యవస్థ బాగుపడుతుంది.మహిళలకు నెలసరి సమస్యల నివారణకు.. బొప్పాయి విత్తనాలు నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయని ఆయుర్వేదం చెబుతోంది. నెలసరి క్రమంగా రావడానికి ఇది తోడ్పడుతుంది. 1 టీస్పూన్ బొప్పాయి విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. నెలసరి రావడానికి 3 లేదా 4 రోజుల ముందు నుండి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. చర్మ ఆరోగ్యానికి సహజ పరిష్కారం.. ఈ విత్తనాలు చర్మానికి సహజ టోనర్ లా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మొటిమలు, మచ్చలు, రంగు మారిన చర్మం వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించగలదు. 1 టీస్పూన్ విత్తనాల పొడిని తీసుకుని, అందులో 1 టీస్పూన్ తేనె లేదా పెరుగు కలిపి మిశ్రమం తయారు చేయాలి. ఈ ప్యాక్ ను ముఖంపై రాసి వారానికి కనీసం ఒకసారి వాడితే చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుంది. శ్వాస సంబంధిత సమస్యలకు ఉపశమనంగా.. బొప్పాయి విత్తనాలలో సహజ సలైన్ శక్తి ఉండటం వల్ల శ్వాస సంబంధిత ఇబ్బందులపై ఇది పని చేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా, శ్వాసకోశ వాపు వంటి సమస్యలతో బాధపడే వారికి ఉపశమనం కలిగిస్తుంది. 1 టీస్పూన్ విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తాగాలి. దీని వల్ల శరీరంలోని మలిన శ్లేష్మం తొలగిపోతుంది. బొప్పాయి విత్తనాలను పడేయకుండా.. వాటిని సరిగ్గా వాడితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీర్ణ సమస్యల నుండి మొదలుకొని చర్మం, నెలసరి, శ్వాస సమస్యల వరకు సహజంగా మెరుగుపడటానికి ఈ విత్తనాలు సహాయపడతాయి. ఇకపై బొప్పాయి తిన్నప్పుడు విత్తనాలను పడేయకుండా ఇలా జాగ్రత్తగా వాడండి.

# నితిన్ 'తమ్ముడు' ట్రైలర్ విడుదల.. ఎమోషన్‌కు యాక్షన్ తోడైతే..



టాలీవుడ్ హీరో నితిన్‌కి ఈ మధ్య సక్సెస్ అనేదే లేదు. చివరిగా రాబిన్ హుడ్ చిత్రంతో పలకరించగా, ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఇక ఇప్పుడు తన అభిమాన హీరో పవన్ కళ్యాణ్ నటించిన తమ్ముడు సినిమా టైటిల్‌తో ఓ మూవీ చేస్తున్నాడు. ఈ మూవీపై ప్రేక్షకులలో మంచి బజ్ ఉంది. దర్శకుడు శ్రీరామ్ వేణు ఈ మూవీని డైరెక్ట్ చేస్తుండడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'తమ్ముడు' ట్రైలర్ ఆద్యంతం ఎమోషన్, యాక్షన్ అంశాలతో అంచనాలు పెంచేలా ఉంది.ట్రైలర్‌లో 'మీ అక్కను చూశావా?. తను చనిపోవడానికి రెడీగా ఉంది కానీ, క్యారక్టర్ ను మాత్రం లూజ్ అవ్వలేదు' అనే డైలాగ్ తో ఈ ట్రైలర్ ప్రారంభం అయింది. "చేసిన తప్పు వల్ల ఆవిడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఆ మాట నిలబెట్టే ఛాన్స్ వచ్చింది అంటూ నితిన్ చెప్పిన డైలాగ్‌ని బట్టి చూస్తుంటే, తన అక్క మాటని నిలబెట్టే తమ్ముడి కథ ఇదని తెలుస్తోంది. నితిన్ అక్క పాత్రలో లయ కనిపించారు. ఇక ఈ సినిమాలో నితిన్ మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడానికి రెడీ అవుతున్నాడు. ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, సౌరబ్ సచ్‌దేవ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా దిల్ రాజు, శిరీష్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాను జూలై 4న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేశారు. అప్పుడెప్పుడో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రమోషన్స్ జరుపుకుంటుంది. ఇందులో భాగంగా తాజాగా ట్రైలర్ ను చిత్ర బృందం విడుదల చేసింది.



## తెలుగులోకి మరో బ్లాక్‌బస్టర్ తమిళ్ సినిమా

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ "డాడా" ఇప్పుడు తెలుగులోకి వస్తుంది. "పా పా" పేరుతో ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. గణేశ్ కే బాబు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జేకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ నెల 13న పాపా సినిమాను రిలీజ్ చేయనున్నారు. నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పా పా చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శకులు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా మంగళవారం నాడు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఏ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ.. ' పా పా మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోటకు ఈ చిత్రంతో ఘన విజయం దక్కాలి.' అని ఆకాంక్షించారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ.. ' సురేష్ కొండేటి ఎన్నో తమిళ చిత్రాలను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్‌లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోటకి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా.' అని అన్నారు. ప్రొడ్యూసర్ నీరజ కోట మాట్లాడుతూ..' మా జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద చేస్తున్న ఫస్ట్ మూవీ "పా పా". ఈ చిత్రం తమిళంలో"డా డా " పేరుతో రిలీజై ఘన విజయాన్ని సాధించింది. అలాంటి విజయమే తెలుగు ప్రేక్షకులు కూడా మాకు అందిస్తారని కోరుకుంటున్నా. ఈ రోజు మా మూవీ ట్రైలర్ లాంచ్‌కు వచ్చి సపోర్ట్ అందించిన డైరెక్టర్స్ కోదండరామిరెడ్డికి, బి. గోపాల్‌కు థ్యాంక్స్ అని' చెప్పారు. ప్రొడ్యూసర్ నీరజ కోట భర్త శశికాంత్ మాట్లాడుతూ.. మనుషులుగా మనం ఎంత ఆధునిక జీవితాన్ని సాగిస్తున్నా మనలోని హ్యూమన్ ఎమోషన్స్, విలువలు మారవు. అవి అలాగే ఉంటాయని చెప్పే చిత్రమిది. మేము ఈ చిత్రాన్ని తీసుకున్నాక.. ఇండస్ట్రీలోని కొందరు పెద్ద మనుషులు తమకు సినిమా ఇవ్వమని ఒత్తిడి చేశారు. ఆ ప్రెజర్ ను మాటల్లో చెప్పలేము. ఈ సినిమాను రీమేక్ చేయాలనే ఆలోచన కూడా చేశాం. అయితే రీమేక్ చేస్తే ఒరిజినల్ మూవీలోని ఎమోషన్స్ పండవని అనిపించింది. ఒక మంచి హ్యూమన్ వ్యాల్యూస్, ఎమోషన్స్ ఉన్న చిత్రం పా పా' అని అన్నారు.



## యంగ్ టైగర్‌తోనే త్రివిక్రమ్ సినిమా..

### హింట్ ఇచ్చేసిన నిర్మాత నాగవంశీ!

టాలీవుడ్ స్టార్ హీరోలు ఇప్పుడంతా ఫుల్ బిజీ అయిపోయారు. అల్లు అర్జున్, రామ్ చరణ్ తమ కొత్త ప్రాజెక్టులపై దృష్టిపెట్టారు. ఇటీవలే వార్-2 షూటింగ్ పూర్తి చేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ సైతం ప్రస్తుతం ప్రశాంత్‌నీల్ సినిమాలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ సైతం శరవేగంగా జరుగుతోంది. దీంతో ఈ స్టార్స్ కోసం మరో డైరెక్టర్ వేచి ఉండాల్సిన పరిస్థితి. ఇటీవల అల్లు అర్జున్-అట్లీ మూవీపై అధికారిక ప్రకటన వచ్చింది. దీంతో బన్నీతో మూవీ ప్లాన్ చేసిన త్రివిక్రమ్‌కు నిరాశే ఎదురైంది. ఇప్పట్లో బన్నీ- త్రివిక్రమ్ మూవీ పట్టాలెక్కేలా కనిపించడం లేదు. అయితే ఈ గ్యాప్‌లోనే త్రివిక్రమ్.. మెగా హీరో రామ్ చరణ్‌తో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేస్తున్నారని టాలీవుడ్‌లో టాక్ వినిపించింది. అయితే వీటిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. ఇదిలా ఉండగానే బన్నీ ప్లేస్‌లో మరో స్టార్ హీరోతో మాటల మాంత్రికుడు మూవీ తీసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అతను మరెవరో కాదు.. మన యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తోనే తెరకెక్కించడం ఖాయంగా కనిపిస్తోంది. తాజాగా ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ విషయంపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సంస్కృతి భాషలో ఆయన చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరలవుతోంది. అల్లు అర్జున్‌తో ప్లాన్ చేసిన మైథలాజికల్ ఫాంటసీ చిత్రంలో ఎన్టీఆర్ నటించనున్నట్లు నాగవంశీ హింట్ ఇచ్చారు. జూనియర్ ఎన్టీఆర్ కార్తికేయ భగవానుడి పాత్రలో అడుగుపెడుతున్నట్లు ఆ ట్వీట్ చూస్తేనే అర్థమవుతోంది. 'అత్యంత శక్తివంతమైన దేవుళ్లలో  నాకు అత్యంత ఇష్టమైన అన్న ఒకరు' అంటూ ట్వీట్ చేశారు.  ఈ పోస్ట్‌తో ఎన్టీఆర్‌తోనే త్రివిక్రమ్ సినిమా చేయనున్నారని దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. ఆసక్తికర విషయం ఏంటంటే.. మొదట ఈ సినిమాను జూనియర్ ఎన్టీఆర్‌తోనే ప్లాన్ చేసినట్లు సమాచారం. ఆ తర్వాతే అల్లు అర్జున్ కు ఆఫర్ చేశారు. ఇప్పుడు బన్నీ.. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీతో జత కట్టడంతో నిర్మాతలు మరోసారి ఎన్టీఆర్‌వైపు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. కాగా.. మహేష్ బాబుతో 'గుంటూరు కారం' తర్వాత దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించలేదు. గతంలో వెంకటేశ్, రామ్ చరణ్‌తో సినిమాల వార్తలొచ్చినా అవేమీ ఇంకా అప్‌డేట్స్ రాలేదు. దీంతో జూనియర్ ఎన్టీఆర్‌తోనే సినిమాకు త్రివిక్రమ్ సిద్ధమైనట్లు లేటేస్ట్ టాక్. నాగవంశీ ట్వీట్‌తో ఈ విషయంపై ఫుల్ క్లారిటీ వచ్చేసింది.



## ఉస్తాద్ భగత్ సింగ్ నుండి క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్.. ఇక ఆగేదేలే..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తను కమిటైన సినిమాలని పూర్తి చేస్తూ వస్తున్నాడు. ముందుగా హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్ రీసెంట్‌గా ఓజీ కూడా పూర్తి చేశాడు. ఈ రెండు చిత్రాలు డిఫరెంట్ జానర్స్‌లో రూపొందగా, అవి ప్రేక్షకులకి పిచ్చెక్కించడం ఖాయం. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని కూడా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. తాజాగా మైత్రి మూవీ మేకర్స్ ఓ వీడియో విడుదల చేస్తూ పవన్ కళ్యాణ్ సెట్‌లో అడుగుపెట్టినట్టు తెలియజేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్‌గా కనిపించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. జూన్ 10 నుండి షూట్ మొదలు కాగా, ఈ రోజు పవన్ జాయిన్ అయినట్టు తెలుస్తుంది. వీడియోలో మనం శ్రీలీలని కూడా గమనించవచ్చు. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం రూపొందుతుంది. ఈ చిత్రానికి ఫేమస్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు.మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్-లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తుండగా, స్క్రీన్ ప్లే రైటర్ గా కె. దశరథ్ , అడిషినల్ రైటర్ గా సి చంద్ర మోహన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తొలి షెడ్యూల్ 30 రోజుల పాటు నాన్‌స్టాప్‌గా జరగనుందట. ఈ షెడ్యూల్ లో ప్రధాన పాత్రధారులకి సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలుస్తుంది. రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాతో ఫ్లాపును మూట గట్టుకున్న శ్రీలీల ఉస్తాద్ భగత్ సింగ్‌పై చాలానే ఆశలు పెట్టుకుంది. దాంతో పాటూ ఫ్లాపులో ఉన్న శ్రీలీలకు ఇప్పుడు హిట్ అవసరం చాలానే ఉంది. ఈ చిత్రాన్ని శ్రీలీల తన కెరియర్ స్టార్టింగ్‌లో ఒప్పుకుంది. ఈ చిత్రంతో తన ఫేట్ మారిపోతుందని శ్రీలీల అనుకుంది. కాని పలు కారణాల వలన మూవీ ఆగింది. అయితే మధ్యలో శ్రీలీల చేసిన కొన్ని సినిమాలతో ఆమెకి మంచి స్టార్‌డమ్ వచ్చింది. ఇటీవల వరుస ఫ్లాపులతో శ్రీలీల కెరియర్ డైలమాలో పడింది. అయితే కెరీర్ లో మరింత ముందుకెళ్లడానికి అర్జెంటుగా ఈ సినిమా హిట్ అవసరం. ఉస్తాద్ భగత్ సింగ్ హిట్ అయితే శ్రీలీల మార్కెట్ పెరగడం ఖాయం.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com